సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
15 శనివారం, జూన్ 2024 పేజీలు: 08

## ట్రిపుల్ ఐటీల్లో అధికారుల అరాచక పాలన పోవాలి

### కాంట్రాక్టు అధ్యాపకులకు న్యాయం జరగాలి

వేంపల్లె మేజర్‌న్యూస్: ఆర్జీయూకేటీ పరిధిలోని అన్ని ట్రిపుల్ ఐటీల్లో అధికారుల అరాచక పాలన పోవాలని, కాంట్రాక్టు అధ్యాపకులకు ఇకనైనా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు తమ అభిప్రాయ గళాన్ని విన్నవించారు. శుక్రవారం కాంట్రాక్టు అధ్యాపకుల బృందం విలేకరులతో మాట్లాడారు. ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలలో దాదాపు 200 మంది కాంట్రాక్టు అధ్యాపకులు, టిడిపి కార్యకర్తలంటూ గత ఐదేళ్ల నుంచి తమ ఎదుగుదలకు అధికారులు అడ్డంకులు సృష్టించారన్నారు. 2017-18 ఏడాదుల్లో అప్పటి టిడిపి ప్రభుత్వం హయాంలో నోటిఫికేషన్ ద్వారా చేరినట్టు వెల్లడించారు. కనీస వేతనం కింద రూ. 30 వేలు ఏమాత్రం తమకు సరిపోవడం లేదని ఎన్నో సార్లు అధికారులకు మోర పెట్టుకున్నామని తెలిపారు. అయితే అధికారులు మాత్రం తమకు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరించడం జరిగిందన్నారు. నెల రోజుల పాటు ధర్నా చేస్తే, ఆఖరికి జీఓ నెం. 110 పేరుతో తమపై అన్యాయంగా, బలవంతంగా రుద్దేసి, నామ మాత్రపు వేతన సవరణ చేసి చేతులు దులుపుకున్నట్లు వారు మండిపడ్డారు. ప్రభుత్వ పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్టు అధ్యాపకులకు బేసిక్ కింద రూ. 52 నుంచి 57 వేల వరకు చెల్లిస్తున్నారన్నారు. కానీ వాటికంటే ఉన్నతమైన సాంకేతిక విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న తమకు మాత్రం రూ. 39 వేలు వరకు చెల్లిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం 2017-18 ఏడాదుల్లో చేరినటువంటి కాంట్రాక్టు అధ్యాపకులకు సరైన గౌరవం కల్పిస్తూ వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఠాగూర్ సినిమా తరహాలో వైద్యం

**వెంకటేశ్వర మల్టీస్పెషల్టి ఆసుపత్రిలో వైద్యం వికటించి బాలింత మృతి**

**బిల్లు కట్టనిదే మృతదేహం ఇవ్వని ఆసుపత్రి యాజమాన్యం**

**ఆసుపత్రి ఎదుట ధర్నాకు దిగిన కుటుంబ సభ్యులు**

**మృతి చెంది10 గంటలైనా .. కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని చూపించని ఆసుపత్రి వర్గాలు**



**చనిపోయిన డెడ్ బాడీకి ట్రీట్ మెంట్ చేసినట్లు నటించి ఆఖరికి చనిపోయింది అని చెప్పి డెడ్ బాడీని తీసుకెళ్ళాలంటే డబ్బులు కట్టాలని డిమాండ్ చేశారు. అది ఠాగూర్ సినిమాలోని సన్నివేశం. అచ్చం అదే తరహాలో నిండు బాలింత చనిపోగా ఆమె కుటుంబ సభ్యులకు మృతదేహం ఇవ్వాలంటే డబ్బులు కట్టాలని ఆసుపత్రి యాజమాన్యం డిమాండ్ చేసింది. అదెక్కడో కాదండి మన అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శుక్రవారం చోటు చేసుకుంది.**

4లో

## ఆర్టీసీ సిబ్బంది తీరు...ప్రయాణికుల బేజారు

పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో ఆర్టీసీ సిబ్బంది తీరుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు. వివరాల్లోకి వెళ్తే పులివెందుల పట్టణంలో కడప నుండి వచ్చే ఆర్టీసీ బస్సుల కొరకు అధికారులు పట్టణంలో కొన్ని స్టాపింగ్ పాయింట్ల ను ఏర్పాటు చేశారు. మొదటిగా స్థానిక వైయస్సార్ సర్కిల్ వద్ద, రెండవది వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద అటు తర్వాత సరాసరి బస్సును జూబ్లీ బస్టాండ్ వద్ద నిలుపుతున్నారు. మధ్యలో ముద్ద నూరు బస్టాండు పాయింట్ ఉన్న అక్కడ ఇతర ప్రాంతాలకు వెళ్లే బస్సులలో ప్రయాణికులను ఎక్కించుకోవడానికి మాత్రమే నిలుపుతున్నారు. తప్ప కడప బస్సులను ముద్దనూరు బస్టాండు వద్ద ఆపకపోవడంతో పూలంగళ్ళ వద్ద దిగవ లసిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ సిబ్బంది వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్దనే బస్సులు నిలిపి పూలంగళ్ళ స్టాపింగ్ వచ్చిందంటూ దించి వేయడంతో చేతిలో లగేజీతో ఆపసోపాలు పడుతూ కాళ్లు ఈడ్చుకుంటూ పూలంగళ్ళ వద్దకు ప్రయాణికులు చేరుకోవలసిన పరిస్థితి ఎందుకంటే వందల రూపాయలు చార్జీలు వెచ్చించి అంత దూరం నుంచి వచ్చి కేవలం 100 మీటర్ల దూరానికి ఆటోలకు 50 రూపాయలు డబ్బులు ఇవ్వలేక లగేజీ భుజానికి ఎత్తుకొని అవస్థలు పడుతున్నామంటూ ప్రయాణికులు వాపోతున్నారు. వెంకటేశ్వర దేవస్థానం వద్ద బస్సును నిలిపి అటు తర్వాత పుల్లారెడ్డి హాస్పిటల్ వద్ద గల జూబ్లీ బస్టాండ్ వద్ద బస్సును నిలుపుతున్నారని అటువంటప్పుడు వెంకటేశ్వర దేవస్థానం వద్ద అటు తర్వాత జూబ్లీ బస్టాండ్ వద్ద ప్రయాణికులను ఎక్కించుకోవలసిన ఆర్టీసీ సిబ్బంది




పూలంగళ్ళ సమీపంలో ఉండే ముద్దనూరు బస్టాండు వద్ద ప్రయాణికులను ఎందుకు ఎక్కించుకుంటున్నారని ప్రయాణికులు నిలదీస్తున్నారు. అదేవిధంగా పూలంగళ్ళ వద్ద దిగవలసిన ప్రయాణికులను ముద్దనూరు బస్టాండ్ వద్ద ఎందుకు దించలేదని అలా దించితే మాకు ఈ తిప్పలు తప్పుతాయి కదా అని అంటున్నారు. మీకు ఆదాయం వస్తే ఎక్కడైనా బస్సులను నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోవచ్చు గాని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీకు లేదా అని అంటున్నారు. ఇకపై ముద్దనూరు బస్టాండ్ వద్ద కూడా కడప బస్సులను నిలిపే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## పాఠశాలలకు పుస్తకాల పంపిణీ చేసాం

### ఎంఈఓ త్యాగరాజు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లోతో పాటు ప్రాథమిక, ప్రాథమికోన్నత, గురుకుల, మోడల్ స్కూల్ లో పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు పంపిణీ పూర్తయినట్లు ఎంఈఓ త్యాగరాజు, ఎంఈఓ 2 నాగ సుబ్బరాయుడులు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు పంపిణీ జరిగిందని మరో రెండు రోజుల్లో స్టూడెంట్ కిట్‌లు సైతం పంపిణీ జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో విద్యార్థులు చేర్పించడానికి స్థానికంగా గల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు సహకారంతో విశేష కృషి చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించడానికి వారి తల్లిదండ్రులను ఒప్పించి పాఠశాల కు రప్పించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతోపాటు సౌకర్యాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం తదితర అంశాలను విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

# అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా "గ్రాడ్యుయేట్ డే"



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఐసిడిఎస్ చిట్వేల్ ప్రాజెక్టు పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేట్ డే ను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఐసిడిఎస్ చిట్వేల్ ప్రాజెక్టు సిడిపిఓ రాజేశ్వరి పిలుపుమేరకు ప్రాజెక్టులోని పలు అంగన్వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేట్ డేని అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. చిట్వేలు పెనగలూరు మండలాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో మూడు నుంచి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న బాల బాలికలను ప్రాథమిక పాఠశాలలో జాయిన్ అవుతున్న సందర్భంగా వారికి గ్రాడ్యుయేట్ డే ను నిర్వహించారు. పిల్లలకు తలపై టోపీ, చేతిలో సర్టిఫికెట్ ద్వారా వారు పై తరగతికి వెళుతున్నారనే స్పృహను పిల్లల్లో కల్పించి తద్వారా వారిలోని సృజనాత్మకతను కల్పించడం కోసం ప్రతి ఏడాది ఐసిడిఎస్ కేంద్రాల్లో గ్రాడ్యుయేట్ డే నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ రాజేశ్వరి తెలియ జేశారు. ప్రత్యేకించి అంగ న్వాడీ కేంద్రాలలో ఆటపాటల విద్య ద్వారా అక్షరాలను, అంకెలను, పదాలను పరిచయం చేస్తూ వారి మేధాబివృద్ధిలో అంగన్వాడి పాత్ర కీలకమైంది అన్నారు. తల్లిదండ్రులు కూడా కాన్వెంట్ల పేరుతో పసిపిల్లల్ని వేలకు వేలు డబ్బు పోసి వ్యాన్ లంటూ స్టేటస్ లోకి పోకుండా,ఊర్లో ఉండే అంగన్వాడి కేంద్రాల్లో విద్యతో పాటు పౌష్టికాహారం కూడా అందుతుంది కాబట్టి, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు అంగన్వాడికే వచ్చేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ చిట్వేల్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు వసుంధరమ్మ, విశాలాక్షి, సురేఖ రాణి అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, తల్లిదండ్రులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పులివెందుల ఏరియా ఆసుపత్రిలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమలత మాట్లాడుతూ పొగాకు వాడకం వలన గుండె జబ్బులు, ఊపిరితితులు పాడవ్వడం, పక్షవాతం నోటి కాన్సర్ మొదలగు వ్యాధులు వస్తాయని తెలియజేసారు. అనంతరం పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ మరియు నినాదాలు చేయడం జరిగింది. ఈ సమావేశం లో పొగాకు పరిశ్రమల జోక్యం నుండి పిల్లలను రక్షించాలి అని పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా వ్యూహాత్మక కార్యచరణను ప్రకటించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎవరు పబ్లిక్ స్మోకింగ్ చేయకూడదు అలా చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి విద్యా సంస్థను పొగాకు రహిత విద్యాసంస్థలుగా ప్రకటించడం గ్రామాలలో పొగాకు వినియోగాన్ని రూపుమాపే దిశగా పలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం సిగరెట్ పొగాకు ఉత్పత్తుల చట్టం- 2003 కఠినంగా అమలు పరచడం కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది అలాగే డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ బాధల్ వల్లి ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య అలాగే కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ మేనేజర్ వల్లి, అకౌంటెంట్ నాగిని బాషా, శాంతి, పుష్పరాజు, భాగ్యలక్ష్మి, (ఏఎన్ఏం) అనురాధ ఆసుపత్రి సిబ్బంది మొదలైనవారు పాల్గొన్నారు.

# పట్టణంలో సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చూడాలి

### మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణము లోని పలు ప్రాంతాలలో శుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పర్యటించారు. ముఖ్యంగా పట్టణములో మంచినీటి కొరత లేకుండా రోజూ సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైప్లైన్ లీకేజీల ద్వారా నీటి వృధాను అరికట్టేలా చర్యలు చేపట్టా లని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని మరింత మెరుగు పరచడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శిలాఫలకాలపై దాడులు అమానుషం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ ఇటీవలే ఎన్నికల ఫలితాలు అనంతరం కోడూరులోని టోల్గేట్ వద్ద ఉన్న బస్టాండ్పై, చిట్వేల్ రోడ్డు లోని బ్రిడ్జి, హాస్పిటల్ వద్ద ఉన్న శిలాపలకాలను పేర్లని పగలకొట్టిన టిడిపి జనసేనకు సంబంధించిన గుండాలు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీ లించిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈవీఎంలు ట్యాంపర్ చేసో ఎలాగో అధికారంలోకి వచ్చిన వారు అరాచ కాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది అని గడచిన 20 ఏళ్లల్లో తాను ఎమ్మెల్యే గా ఉన్నపుడు ఏ రోజు కూడా దాడులు జరగలేదు కాదు కథ చిమకు కూడా హాని తలపెట్టలేదు అనిఎన్నికల ముందే పార్టీలు తప్ప ఎన్నికల తరువాత ఏరోజు కూడా పార్టీల వ్యక్తులు అని అనుకోలేదు70 ఏళ్ల కోడూరు చరిత్రలో జరగని అభివృద్ధిని ఈ 5 ఏళ్లల్లో చేసి చూపించాను అనిశిల పల ఖాలు ను పేర్లని పగలకొట్టినంత మాత్రాన తాము చేసిన అభివృద్ధిని ఎవ్వరూ చెరిపెయ్యలేరు అని ఆయన అన్నారు. కోడూరు మునుపెన్నడులేని విధంగా కొంతమందిలో కొత్త రాజకియ్యలకు తెరలేపుతున్నారు అని ఇది మంచి సంస్కృతి కాదు అని మీరు ఏమన్నా చేయాలనుకుంటే మేము చేసిన అభివృద్ధి కంటే ఎక్కువ చేసి చూపించాలి కానీ ఇలా శిలాఫలకాలు కార్యకర్తలపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోమని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి,వైఎస్ ఎంపిపి ధ్వజా రెడ్డి,మండల కన్వీనర్ సుధాకర్ రాజు, చిట్వేల్ మండల కన్వీనర్ చెవు శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ రామకృష్ణ, సిద్దయ్య, రఘు, డీవీ రమణ, నాగరాజా, రమణారెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శివారెడ్డి, రవిచంద్ర రెడ్డి, రెడ్డయ్య, రమణ, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధురాలికి అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగులోని నాగులకట్ట వీధిలో నివాసం ఉంటున్న వడిసేల బాల గుర్రమ్మ (80) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు స్పందించి శుక్రవారం ఉదయం 10:00లకు హిందు స్మశాన వాటికలో అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, సుబహాన్ (ఫౌండేషన్ ప్రెసిడెంట్), గురు రాజశేఖర్, కృపా అగ్ని శరూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు,శ్రీరామ్, కె.రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు సవాళ్లు ఎదుర్కోవాలి

### ఉద్యాన కళాశాల విద్యార్థులు వీడ్కోలు సమావేశంలో ఏడీ



ఘనంగా వీడ్కోలు సమావేశం రైల్వేకోడూరు మేజర్ న్యూస్ విద్యార్థులు సవాళ్లను ఎదుర్కోవడం ద్వారా విజయం సాధిస్తారని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కే.గోపాల్ పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిధిలోని అనంత రాజు పేట ఉద్యాన కళాశాలలో శుక్రవారం విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. బీఎస్సీ ఉద్యానకోర్సు నాల్గవ సంవత్సర విద్యార్థులకు మూడవ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కే. గోపాల్ మాట్లాడుతూ 2020 సంవత్సరంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు కోవిడ్ ప్రభావం వల్ల అనేక సవాళ్లను ఎదుర్కొన్నారన్నారు. తరగతుల నిర్వహణ, పరీక్షల నిర్వహణ అంశాల్లో ఎదురైన సవాళ్లను అధిగమించామన్నారు. కోర్సు పూర్తి చేసుకుంటున్న విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎండీసీ చీఫ్ ప్రొగ్రామ్ ఆఫీసర్ ఎం. సుదర్శన రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రైతుల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులను గౌరవించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ఓఎస్ఏ డాక్టర్ సయ్యద్ సదరున్నీషా, ప్రొఫెసర్ స్వరాజ్యలక్ష్మి, ప్రొఫెసర్ శివప్రసాద్ ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# వచ్చే నెలాఖరున ఎస్పీఎఫ్ ఆవిర్భావ సభ

### విజయవంతం చేయాలంటూ పైడిపల్లి కిశోర్ పిలుపు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: వచ్చే నెల జూలై 31వ తేదీన కడప నగర పరిధిలోని ప్రెస్ క్లబ్ నందు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆవిర్భావ సభ నిర్వ హించ నున్నట్లు, ఈ సభను సంబంధిత ప్రతినిధులు అందరూ విజయవంతం చేయాలని ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీఎఫ్ అనుబంధ సంస్థలైన స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్, సొసైటీ ప్రొటెక్షన్ ఫ్రంట్, ఎస్పీఎఫ్ టీవీ ఛానల్ ఏఎస్ఓ అసోసియేషన్ ఆఫ్ స్టూడెంట్ ఆర్గనైజేషన్‌లో నాయకులు సభ్యులందరూ కదలి రావాలని తెలియజేశారు.

# సామాజిక పెన్షన్లు పెంపు చారిత్రాత్మక నిర్ణయం

### విహెచ్ పిఎస్ రాష్ట్ర నాయకులు మౌలాలి హర్షం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక పెన్షన్లు మొత్తాన్ని పెంచడంపైన విహెచ్ పిఎస్ రాష్ట్ర నాయకులు,వికలాంగుల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు మౌలాలి హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం స్థానిక మిషన్ కాంపౌండ్ నందు వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మౌళాలి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పించన్ పథకానికి రూ.3 వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4వేల రూపాయలకు పెంపుతో పాటు వృదులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేతన్నలు, మత్యకారులు, హెచ్ఐవి బాధి, తులు, హిజ్రాలకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, కుష్ఠ వ్యాధితో వైకల్యం సంభవించిన వారికి 6 వేలు, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజికి ముందున్న కిడ్ని వ్యాధిగ్రస్తులకు 10 వేలు, మంచానికి పరిమితమైన వారికి 15 వేల రూపాయలు చొప్పున ఇవ్వడం హర్షించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో వెంకటపతి, గోపాల్, శ్రీరాములు, సోమశేఖర్ రెడ్డి, థామస్, దొరస్వామి, పెన్షనర్లు పాల్గొన్నారు.

# మండల రెవెన్యూ అధికారులపై తీవ్రస్థాయిలో విమర్శలు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఇంటింటికి రేషన్ బియ్యం అనే పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలను ఇబ్బంది కలిగించకూడదు అని ఆలోచన చేస్తుంటే చిట్వేలి రెవెన్యూ యంత్రాంగం అందుకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. దాదాపు సంవత్సరము నుండి ఎం.డి.యు వాహనాలు పనిచేయక ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం అనుంపల్లి, రాజు గుంట, చెర్లోపల్లి మైలపల్లి, దేవచుపల్లి, మాలే మార్పురం ఇలా అనేక గ్రామాలలో ప్రజలు రేషన్ షాపులు దగ్గరికి వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవలసిన పరిస్థితి అక్కడ కూడా వెళ్లిన ప్రజలకి దాదాపు నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు పడుతుందని ఎండియూ వాహనదారులు క్రమ పద్ధతిలో క్లస్టర్ వైజ్ ఇవ్వవలసిన సమాచారం ఇవ్వకుండా రేషన్ షాపులు దగ్గర బియ్యం ఇవ్వడం ద్వారా ప్రజల బాధలు వర్ణాతీతంగా ఉన్నాయి. ఎండియు వాహనాలు నడపని రేషన్ షాపులలో అక్కడ ఉన్న రేషన్ డీలర్లు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు ఉన్నాయి వస్తున్నాయి దానికి మండల రెవెన్యూ అధికారులు వతసు పలుకుతున్నారు ఆజమాయేసి చేయవలసిన అధికారులే. అక్రమాలకు పాల్పడుతున్న వారికి సపోర్టుగా నిలబడితే తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇటీవల వారి అక్రమాలపై రెవెన్యూ అధికారులకు కూడా ఫిర్యాదులు అందినట్లు విశ్వసనీయ సమాచారము ఎలాంటి చర్యలు తీసుకుంటారు అని వేచి చూడవలసి ఉంటుంది చిట్వేలి మండలంలో ఎక్కువ భాగం ఎం.డి.యు వాహనదారులు ఇంటింటికి వెళ్లడం లేదని కేవలం గ్రామాలలో కూడా ఏదో ఒక ప్రాంతంలో వాహనాన్ని నిలిపి ఆ చుట్టుపక్కల ప్రాంతాల వారిని పిలిచి బియ్యం ఇస్తున్నారని ఇది ప్రభుత్వ ఆశయానికి పూర్తిగా విరుద్ధమని దీనిపైన మండల ఉన్నత అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని ముక్త కంఠంతో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని రేషన్ షాపుల్లో అయితే ఎండియు వాహనదారులు ప్రమేయం లేకుండా ప్రత్యక్షంగా రేషన్ షాపు డీలర్లు కేవలం ఒకేరోజు బియ్యం ఇస్తూ గంటలు తరబడి అక్కడ ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వీఆర్వోలు గ్రామాలలోని సచివాలయాలలో విధులు నిర్వహించవలసిన బాధ్యత వారి పైన ఉంది కానీ చిట్వేలి లో వీఆర్వోలకు ప్రత్యేక కార్యాలయం ఉండడం ఆ కార్యాలయాల్లోని ఎక్కువ భాగం ఉండడంతో గ్రామాలలోని ప్రజలు మండలాలకు రావలసిన అవసరం వస్తు న్నది. కావున విఆర్వోలు సచివాలయంలో పూర్తిస్థాయి విధులు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు భాకరాపురం గట్టుమీద పల్లి గ్రామంలో ఇంటి స్థలాల పంపిణీ విషయంలో కూడా అక్రమాలు జరిగినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారుసంబంధిత సంబంధిత అధికారినీ వివరణ అడగగా రేషన్ పంపిణీ విషయాలలో సక్రమంగా జరిగేటట్లు చూస్తామని అలాగే వీఆర్వోలను సచివాలయాలలో పనిచేసే విధంగా ఆదేశాలు ఇస్తామని తెలియజేశారు

# రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి

## మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పులివెందుల పట్టణంలోని డాక్టర్ వైయస్ఆర్ సర్వజన ఆసుపత్రి లోని రక్తనిధి కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు దివ్య డెంటల్ క్లీనిక్ డాక్టర్ అనూప్ రెడ్డితో పాటు 20 మంది స్వచ్ఛందంగా రక్త దానం చేసిన యువకులను సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, ప్రొఫెసర్ డాక్టర్ వరలక్ష్మి, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గీతిక, డాక్టర్ నాహిద్‌లు ప్రశంసా పత్రాలు అందజేసి రక్తదాతలను ప్రత్యేకం గా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కంటే ప్రాణాలు కాపాడే రక్తదానం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం అని, కావున 18 సంవత్సరాలు నిండి 60 సంవత్సరాల వయసు కలిగి ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, నర్సింగ్ సూపరింటెండెంట్ కుముదవల్లి, పార్వతి, హెడ్ నర్స్ విజయ నిర్మల, రక్తనిధి ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ రఫీ, అన్నమ్మల్ పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ రక్తదానం చేయడం వల్ల మహాదానం చేసినట్టే నని ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టెప్ సి.ఇ.ఓ సాయి గ్రేస్ అన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి సమారిటన్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ నగర్ యూత్ హాస్టల్ నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో ఆమె మాట్లాడుతూ ఎంతోమంది అనారోగ్యులు తలసే మియా పేషెంట్లు గర్భవతులు రక్తం కొరత వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి నడుంబిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు ఎన్.ఎస్.ఎస్ వాలంటీరైన అశోక్ మాట్లాడుతూ తల్లి జన్మ మాత్రమే ఇస్తుంది రక్తదాతలు పునర్జనమని ఇస్తారని అలాంటి గొప్ప పుణ్యకార్యంలో యువత పాల్గొని కనీసం సంవత్సరానికి మూడుసార్లు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య అధికారి రవిబాబు, ఎయిడ్స్ ప్రాజెక్ట్ ఇన్చార్జ్ భాస్కర్, రిమ్స్ బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ రాజేంద్ర యువతని ఉత్సాహ పరిచారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అయినా, సురేంద్ర, వరప్రసాద్, శ్రీకాంత్, రక్తదాతలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేయాలి

## మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగు దేశం పార్టీ కార్యకర్తలందరికీ సముచిత న్యాయం చేస్తానని మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మళ్ళీ పగ్గాలు చేపట్టిన సందర్భంగా పులివెందుల పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వచ్చిన మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవిని కార్యకర్తలతో పాటు పులివెందుల నియోజకవర్గంలోని ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు వచ్చి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన కార్యకర్తలతో పాటు ఆయా శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఏమైనా అధికారుల వద్దకు వస్తే తక్షణమే వాటిని పరిష్కరించాలని ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా భావించి అధికారులు పని చేయాలని సూచించారు. పులివెందుల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకొని బీటెక్ రవితో చర్చించారు. వారి వారి సమస్యలను వినతుల రూపంలో అందజేసి వాటిని పరిష్కరించాలని ఆయనను కోరారు. ప్రతి కార్యకర్తకు, ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఈఈ శ్రీనివా సులు, ఏడిఈ గురు మోహన్ రెడ్డి, ఏడిఈ జయసుధాకర్ రెడ్డి, ఏఈ మురళి, సబ్ ఇంజనీర్ కొండారెడ్డి, వివిధ సంఘాల నాయకులు అశోక్‌బాబు, జయ రామిరెడ్డి, రామిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు రఘునాథరెడ్డి, శివమోహన్‌రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, పనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



జమ్మలమడుగు మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన సందర్భంగా జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బ రామిరెడ్డి ఆధ్వర్యంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేయడం ఎంతో సంతోషకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని సైకోపాలను సాగనంపి ప్రజాపాలనకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పండుగలు నిర్వహించుకోవాలి



కొండాపురం మేజర్ న్యూస్ కొండాపురం మండలంలోని ప్రజలు భారతీయ సాంప్రదా యంగా వచ్చే పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవా లని కొండాపురం సీఐవి వేణు గోపాల్ ఎస్సై పి యోగేంద్రలు అన్నారు. శుక్రవారం కొండా పురం పోలీస్ స్టేషన్‌లో పరిధి లోని హిందూ ముస్లిం క్రైస్తవ సోదరులకు పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ మతం పట్ల గౌరవం కలిగి ఉండాలని పండుగలు ప్రశాంతముగా జరుపుకోవాలని ఒకరికొకరు సహకారం అందించుకుని జీవించాలని అన్నారు. ఎవరికైనా ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీసు దృష్టికి తీసుకురావాలని ఎలాంటి గొడవలు పడకూడదని తెలిపారు. చట్టాలను అను సరించి నడుచుకోవాలని, చట్టాలను అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రపంచ రక్త దాతల దినోత్సవ శుభాకాంక్షలు

కలసపాడు :మేజర్ న్యూస్: బాస్ సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ కిన్నెర శేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో మానవ శరీరంలో రక్తం ఎంతో కీలక.మైనదని ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు చిన్న ఓబిగండ్ల ఓబయ్య తెలిపారు. అటువంటి రక్తాన్ని ఒక మనిషి నుంచి మరో మనిషికి ఎక్కించి ప్రాణాలు కాపాడవచ్చునని అన్నారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన వేణుగోపాల్



నందలూరు మేజర్‌న్యూస్ మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రిగా ఇచ్చిన సందర్భంగా రాంప్రసాద్ రెడ్డిని విజయవాడలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రామ్మోహన్‌లు కలిసి ఆయనను శాలువతో సత్కరించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వాసుకి మంత్రి పదవి ఇచ్చినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# రక్తదానం మహాదానం




కమలాపురం, మేజర్‌న్యూస్ :జూన్ 14 ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఈరోజు సి ఎస్ ఎస్ ఆర్ & ఎస్ ఆర్ ఆర్ ఎమ్ డిగ్రీ, పీజీ కళాశాల కమలాపురంలో చైర్మన్ సి.వి. రాజగోపాల రెడ్డి గారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా రాజగోపాల రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్తం సరైన సమయంలో అందక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అందుకే రక్త దానం చేయండి ప్రాణ దాతలు అవ్వండి అని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ డా.వినోద్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రస్తుత కాలానికి చాలా అవసరం. యువత ముఖ్యంగా సరైన సమయంలో రక్తదానానికి స్పందించాలని కోరారు. ఈసందర్భంగా రక్తదానం చేసిన పదిమంది కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల కు అభినందనలు తెలిపారు. రక్తదానం చేసిన అధ్యాపకులకు, విద్యార్థులకు రిమ్స్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డా.పల్లా కృష్ణ, డి. వినయ్ కుమార్, శ్రీ వాణీ, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్య కుమార్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి

## శుభాకాంక్షలు తెలిపిన పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట మేజర్ న్యూస్ : ధర్మవరం ఎమ్మెల్యే బీజేపీ జాతీయ కార్యదర్శి శ్రీ సత్య కుమార్ యాదవ్ కి శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ కుటుంబ సంక్షేమం వైద్య విద్య కేటాయించినందుకు వారికి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తగా ఏబీవీపీ నుండి పనిచేసే అనంతరం వెంకయ్య నాయుడు దగ్గర వీధి రూపాల్లో ప్రభుత్వ పరంగా బాధ్యతలో పనిచేసే అనంతరం వాటికి రిజైన్ చేసి బిజెపిలో పూర్తిస్థాయి కార్యకర్తగా పనిచేసేందుకు రావడం జరిగింది అనంతరం వారికి బిజెపిలో రెండు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా అవకాశం ఇవ్వడమే కాకుండా వివిధ రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో వారిని ఇన్చార్జిగా పంపించడం జరిగిందని ఎక్కడికి ఏ బాధ్యత ఇచ్చినా కూడా నిబద్ధత పనిచేసేటువంటి కార్యకర్త బిజెపిలో ఒక సామాన్య కార్యకర్తకు కూడా ఉన్నతమైన స్థానం కల్పించేది ఒక బీజేపీ అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు వారికి కేటాయించిన ఈ శాఖ లో నిబద్దతో పనిచేసి రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడమే కాకుండా వైద్య ఉన్నత విద్యకు పేద విద్యార్థులకు ప్రభుత్వం వైపు నుండి సకాలంలో సహాయ సహకారాలు అందే విధంగా చురుగ్గా పనిచేసే ఆ శాఖకు వన్నె తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు అలాగే ఎన్డీఏ భాగస్వామి పక్షంలో అందరి మంత్రిత్వ శాఖల కన్నా చురుగ్గా పనిచేసే తన పనితనాన్ని నిరూపించుకోవడానికి ఇది మంచి అవకాశం ఉంది ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఎందుకనగా వారికి అనేక భాషల మీద పట్టు ఉంది కేంద్ర ప్రభుత్వంతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి వాటన్నిటిని వినియోగించుకొని రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్






రాయచోటి, మేజర్‌న్యూస్ : బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని స్పందన హాల్ లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లా మత సామరస్యానికి ప్రతీక అని, జూన్17వ తేదీ బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పోలీస్, రెవెన్యూ అధికారులకు తెలియజేయాలన్నారు. రాయచోటి పట్టణంలో ఉన్న జంతు వధశాలల నందు నీటి సమస్య రాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. జంతువధశాల నందు వచ్చే వేస్ట్ ను దూరంగా చేయాలని ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని 34 వ వార్డు నందు డ్రైనేజీ కాలువల్లో చెత్త పేరుకుపోయి డ్రైనేజీ నీరంతా రోడ్లపైకి వస్తోందని కాలువలలో మురికిని తొలగించి సమస్య పరిష్కరించాలని 34 వ వార్డు ముస్లిం మత పెద్దలు జాయింట్ కలెక్టర్ కు సూచించారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని జెసి మున్సిపల్ అధికారులకు తెలిపారు. రాయచోటి పట్టణంలో ముస్లిం సోదరులు ఎక్కువగా ఉన్నారని బక్రీదు పండుగను అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకొని సోదర భావంతో పండుగను జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డిఓలు, మున్సిపల్ కమిషనర్ లు, ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఠాగూర్ సినిమా తరహాలో వైద్యం

రాయచోటి, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మదనపల్లి మార్గంలోని వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో బాలింతకు చికిత్స చేస్తూ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. చక్రాయపేట మండలం గొంది గ్రామానికి చెందిన మంజుల జ్యోతి (20) మొదటి కాన్పు నిమిత్తం బ్రాహ్మణ వీధిలోని శ్రీవల్లి ఆసుపత్రిలో గురువారం సాయంత్రం చేరడం జరిగిందని, అక్కడ వైద్యులు చికిత్సలు నిర్వహించి రాత్రి 9 గంటలకు ఆపరేషన్ చేసి బిడ్డను బయటికి తీశారు. తర్వాత జ్యోతి పరిస్థితి విషమంగా వుండడంతో శ్రీవల్లి ఆసుపత్రి యాజమాన్యం కుటుంబసభ్యులు ఎవరికి తెలియకుండా వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీలో చేర్పించారు. అనంతరం భర్త కుటుంబ సభ్యులు వెంకటేశ్వర ఆసుపత్రికి చేరుకుని బాలింతను చూసేందుకు ప్రయత్నించగా ఆసుపత్రి యాజ మాన్యం అనుమతించలేదు. కొద్దిసేపటి తర్వాత డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి బాలింత భర్త మల్లికార్జున పిలిపించి నీ భార్యకు చాలా సీరియస్‌గా ఉంది సంతకం పెడితే ట్రీట్మెంట్ మొదలు పెడతామని చెప్పడం జరిగింది. వెంటనే భర్త మల్లికార్జున ఆసుపత్రి యాజమాన్యం చెప్పినట్లు సంతకాలు చేశారు. యాజమాన్యం ఆ సమయంలో కూడా భార్యను భర్తకు చూపించలేదు. రాత్రంతా వైద్యం చేసి చివరకు శుక్రవారం ఉదయం 9 గంటలకు జ్యోతి చనిపోయినట్లు కుటుంబసభ్యులకు ఆసుపత్రి యాజమాన్యం తెలిపారు. భర్తతో పాటు కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ మృతి చెందిన జ్యోతిని చూసేందుకు ప్రయత్నించగా ఆసుపత్రి సిబ్బంది బయటకు నెట్టివేశారు. చివరకు వైద్యులు వైద్య సిబ్బంది ట్రీట్మెంట్ కు అయిన ఖర్చును చెల్లిస్తే మీకు బాడీని అప్పగిస్తామని తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు సార్ మేము చాలా పేదవారము అంత డబ్బులు ఇచ్చుకోలేము తగ్గించాలని వేడుకున్నా కనికరించలేదు. చేసేది ఏమి లేక ఆసుపత్రి ఎదుట బిక్కు బిక్కుమంటూ బోరున విలపించసాగారు. మా బాడి మాకు అప్పగించాలని ఆసుపత్రి ఎదుట కుటుంబసభ్యులు కూర్చొని ధర్నా చేయడం జరిగింది. ఎన్ని ధర్నాలు చేసినా మరొకటి చేసినా ఆసుపత్రి బిల్లు చెల్లించందే డెడ్ బాడీని ఇవ్వమని ఆసుపత్రి వర్గాలు కరాకండిగా తేల్చి చెప్పారు. అనంతరం యస్ఐ భక్తవత్సలం ఆసుపత్రి వద్దకు చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీశారు.



### మృతి చెందిన బాడికి చికిత్స చేసినట్లు వుంది:భర్త మల్లిఖార్జున ఆరోపణ

మృతిచెందిన జ్యోతి బాడికి చికిత్స చేసినట్లు అనుమానంగా ఉందని భర్త మల్లికార్జున ఆరోపించారు. గురువారం రాత్రి ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి శుక్రవారం ఉదయం వరకు నా భార్యను చూపించలేదని భర్త ఆవేదన వ్యక్తం చేశారు. ఇదంతా చూస్తే రాత్రే చనిపోయిననట్లుగా అనుమానం ఉందని ఉదయం వరకు ట్రీట్మెంట్ చేసినట్లు నటించి చివరకు మృతి చెందినట్లు తెలిపారు అన్నారు. మృత దేహాన్ని చూస్తే నాలుకతో పాటు శరీరం మొత్తం కూడా వాపు వచ్చిందని,ఇది రాత్రే జరిగినట్లు తనకు అనుమానం వుందని అన్నారు.

### ఇదే ఆసుపత్రిలో గతంలో పలు సంఘటనలు

వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఏప్రిల్ 20 వ తేదీన లిఫ్ట్ కూలి 9 మందికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. అప్పట్లో గాయాలైన కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట న్యాయం చేయాలని కోరుతూ ధర్నాకు దిగడం జరిగింది.అంతకముందు మరో సారి లిఫ్ట్ కూలి ఆసుపత్రి కుటుంబ సభ్యులకు, సిబ్బందికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం బాలింత మృతి చెందిన సంఘటన మూడవది. ఒకే ఆసుపత్రిలో ఇన్ని సంఘటనలు జరిగినప్పటికీ జిల్లా వైద్యాధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదే ఆసుపత్రికి నిబంధనల ప్రకారం లోపలికి, వెలుపలికి వచ్చే దారులు వుండాలి. అదే విధంగా పేషంట్‌లను తీసుకువెళ్లేందుకు ర్యాంపు కూడా వుండాలి. ఈ రెండు లేకపోయినా కూడా జిల్లా వైద్యాధికారులు ఏ విధంగా అనుమతులు ఇచ్చారో వారికే తెలియాలి. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు నిబంధనలు పాటించని ఆసుపత్రులను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు. ఈ సంఘటనపై వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యానికి వివరణ కోరేం దుకు ప్రయత్నించుగా డాక్టరు అందుకు నిరాకరించారు.



# మెగా డీఎస్సీపై తొలి సంతకం నిరుద్యోగులకు ఓ వరం

## నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ



మదనపల్లె,మేజర్ న్యూస్ : అతలాకుతలమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి పొలిటికల్ లెజెండ్ నారా చంద్రబాబు నాయుడు ప్రమా ణ స్వీకారం చేసి ముఖ్య మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి డీఎస్సీపైన తొలి సంతకం చేశారని మదనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ పేర్కొన్నారు. శుక్రవారం బాకావాని తోపులో గల దోభీఘాట్ నందు అమ్మవారి దేవాల యం నందు 501 టెంకాయలు కొట్టి ప్రత్యేకపూజలు నిర్వహించడం జరిగిం దన్నారు. చంద్రబాబు నాయడుకి శ్రీవారి సంపూర్ణ ఆశీస్సులు ఉండాలని, రాష్ట్రానికి పూర్వవైభవం రావాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో తెలుగుయువత అసెంబ్లీ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ, ప్రణయ్ రాయల్, జశ్వంత్, కరుణాకర్, విగ్నేష్, నిఖిల్, సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాష, సాహిత్యంపై మిట్స్ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ వారు రెండు రోజులపాటు భాష మరియు సాహిత్యంపై అంతర్జాతీయ కాన్ఫరెన్స్ కమ్-వర్క్‌షాప్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొఫెసర్ సి.గోవిందరాజ్, పెరియార్ యూనివర్సిటీ, సేలం, తమిళనాడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్‌లో “పటిమ” మాత్రమే కాకుండా “ఖచ్చితత్వం”పై కూడా దృష్టి పెట్టాలని,అందుకోసం వారు ఓర్పుతో “ఇంగ్లీష్ లాంగ్వేజ్ లెర్నింగ్”పై శ్రమించాలన్నారు. ఏదైనా ఇష్టంతో చదివితే సాధించేది ఏది లేదన్నారు.ప్రస్తుతం ప్రతి విద్యార్థి కూడా ప్రపంచ దేశాలలో ఎక్కడైనా ఉద్యోగం సంపాదించే స్థాయికి ఎదిగాడని,అదేస్థాయిలో అనేక ఇతర దేశాల భాషలపై పట్టు సాధించేలా ఎదగాలని ఆయన అన్నారు. విద్యార్థులు పరిశోధనల వైపు ప్రోత్సహించి,జర్నల్స్ ప్రచురణకు తోడ్పడాలని, దీనికి సంబంధించిన అంశాలను ఈ అంతర్జాతీయ సదస్సులో విద్యార్థులకు స్కిల్స్ అందజేసేలా మిట్స్ కళాశాలలోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ కృషిచేస్తున్నా వీరిని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆన్లైన్ ద్వారా ప్రొఫెసర్ ఫిరోజా జుస్సావాలా, ఎమెరిటా యూనివర్శిటీ ఆఫ్ న్యూ మెక్సికో,యుఎస్ఏ ప్లీనరీ ప్రసంగాన్ని డాక్టర్ వి.కె.కార్తీక, అసిస్టెంట్ ప్రొఫెసర్, నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ,తిరుచ్చి డాక్టర్ కంధరాజా, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐఐఐటి కాంచీపురం ప్రసంగంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ అతహర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చాలి

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ వైయస్సార్ జిల్లా పేరును వైయస్సార్ కడప జిల్లాగా తిరిగి మార్చాలని జిల్లా రచయితల సంఘం ప్రధానకార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం కోరారు. కడప అన్న పేరు ఎంతో ప్రచారంలో ఉన్నదని వెంకటేశ్వరునికి తొలిగడపగా తిరిగి ప్రసిద్ధి పొందిందని కావున ఆ పేరును పునరుద్ధరించాలని కోరారు. 2022లో జిల్లా పునరుద్ధరణ సమయంలో ఈ పేరును మార్చాలని ప్రజల భావాలకు విరుద్ధంగా గత ప్రభుత్వం మార్చిందని అన్నారు. తెలుగు శాసనం ఈ జిల్లాలోని దొరికిందని, ఎందరో ప్రాచీన కవులైన వేమన, బద్దెన, అన్నమయ్య, వీరబ్రహ్మేంద్ర స్వామి, అష్టదిగ్గజ కవులలో ప్రసిద్ధులైన పెద్దన, రామరాజ భూషణుడు ఇంకా ఎందరో కవులు ఈ జిల్లాలో జీవించి ఈ జిల్లా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేశారని, ఇప్పటికీ ప్రజలు కడప పేరునే ఉపయోగిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే జిల్లా పేరును మార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు సృజనాత్మకత,నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషా సూచన

మదనపల్లె,మేజర్ న్యూస్ : విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాలు, సృజనాత్మకతను వెలికి తీయడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని శాసనసభ్యులు యం.షాజహాన్ బాష సూచించారు.శుక్రవారం మదనపల్లె పట్టణం,సొసైటీ కాలనీలోని విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూలును ఆయన సందర్శించారు.ఇందులో భాగంగా కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషాకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాష మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి అద్దం పట్టే అన్ని అంశాలను క్రోడీకరించి రాణించాలని సూచించారు. ప్రస్తుతం చిన్నారులు సెల్ ఫోన్,సోషియల్ మీడియా మోజులో పడి తెలివితేటలను కోల్పోతున్న తరుణంలో క్రీడలు ఎంతో ఉపయోగకరంగా కనిపిస్తోందన్నారు.విద్యార్థులు పట్టుదలతో చదివి తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలని ఆకాంక్షించారు. అనంతరం కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థులను విద్యతో పాటు క్రీడలు, సామాజిక స్పృహ అంశాలలో ఉన్నతంగా తీర్చిదిద్దడమే తమ విజయ రహస్యమని తెలిపారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలనలో మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం



లో బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకటరమణారెడ్డి, గంగారపు రామ్మూర్తినాయుడు, బెల్లెరెడ్డి ప్రసాద్, నాగూర్‌వలి, ఖాజా హుస్సేన్, ఇంతియాజ్, చిన్ని, బీదం గురునాథ్ యాదవ్, జీవి నాయుడు, శీనా నాయక్, మనోహర్, మేకల విజయ మోహన్,మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మీ, రాధమ్మ పాల్గొన్నారు.

# పింఛన్ నాలుగు వేలకు పెంపు

## మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు

వీరబల్లి మేజర్ న్యూస్ మండలంలో తెలుగు ప్రజల ఆకాంక్షలు నెరవేరాల మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎంబాధ్యతలు చేపట్టిన తొలి రోజే ఎన్నికల హామీలకు శ్రీకారం చుట్టారు. స్థానికంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు నాగభూషణం నాయుడు, సర్పంచ్ నాగార్జున చారి ,రామ్మోహన్ రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు .అంతకుమునుపు పలు పథకాల లబ్ధిదారులతో కలిసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో డీఎస్సీ ద్వారా ఒక్క పోస్ట్ కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ పై మాట నిలుపుకొని తొలి సంతకం చేశారు. అలాగే ప్రజల భూములు ఆస్తులకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రెండో సంతకంతో రద్దు చేశారు. మూడో సంతకంతో పింఛన్లను ఏకంగా 4 వేలకు పెంచడం వలన ఆ లబ్దిదారుల్లో ఆనందం వెల్లి విరుస్తోందని అన్నారు. యువతలో నైపుణ్యాన్ని గుర్తించేందుకు దానికి అనుగుణంగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు పొందేందుకు నాలుగవ సంతకం ద్వారా నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టారు. పేదలకు అన్నం పెట్టాలని ఉద్దేశంతో తెలుగుదేశం ప్రభుత్వ హయాం లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ తిరిగి పునరుద్దించేలా



ఐదవ సంతకం చేశారు. ఈ విధంగా పేద ప్రజలు, సామాన్యులు, రైతులు, నిరుద్యోగులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాలకు మేలు జరిగేలా చంద్రబాబు ప్రభుత్వం రాబోవు రోజుల్లో మరెన్నో పథకాలకు నాంది పలకనుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మట్టి సర్పంచ్ నాగార్జున ఆచారి, సీనియర్ నాయకులు నాగభూషణం నాయుడు, రామ్మోహన్ రెడ్డి, ఆంజనేయులు రెడ్డి ,యువ నాయకులు ధీరజ్ రెడ్డి, మైనార్టీ నాయకులు చాంద్ బాషా, సలీం మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, వీరామృత నాయుడు, రాజరాజు, నాగప్ప నాయుడు, భాస్కర్‌రాజు, ప్రసాద్‌రాజు, ఆంజ నేయులు, సిద్ధిరాజు, వెంకటరమణ, చలపతి, సీతారామరాజు, బాలరాజు, పవన్ కళ్యాణ్, మహేష్, వినయ్, సంజీవ, రామ్మోహన్, రమణ, అలీబాబు, నాగమ్మ, గంగయ్య పలువురు నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై దర్గాలో ముస్లిం సోదరుల ప్రార్థనలు



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం సీఎం నారా చంద్రబాబు నాయుడు చేసిన తొలి సంతకం పై హర్షిస్తూ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం బి.కొత్తకోట నగర పంచాయతీలోని సయ్యద్ షావలి దర్గాలో టిడిపి మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, కలసి హజరత్ అష్రప్ ఉల్లా మౌలానా ఆధ్వర్యంలో దర్గాలో పూలచాదర్ గంధం సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు దువా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలోని తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ రద్దు, పెన్షన్ రూ.4వేలు పెంపు, స్కిల్ సెన్సస్, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ ఫైలు పై సంతకం చేయడంతో ముస్లిం మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, నియోజకవర్గ మైనార్టీ నాయకులు రియాజ్ అలీ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ పాగొండ సమీవుల్లా, ఫాజిల్ ఖాన్, నాసిర్, బుక్కపట్నం భాష, ఇమాం సాబ్, ఇస్మాయిల్ సాబ్, అంజాద్, ముస్తఫా, చాంద్‌బాషా, అమీర్ భాష, కాలేశా, అహ్మద్ బాబు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా లోకేష్ సారధ్యంలో ఐటీ రంగం పరుగులు పెడుతుంది

## మిట్స్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి కితాబు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీలో కొత్త మంత్రివర్గం కొలువుదీరింది.ఈ నేపథ్యంలో శుక్రవారం మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్‌ను మదనపల్లి పట్టణం సమీపంలో గల మిట్స్ కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ఉండవల్లిలోని నారా లోకేశ్ నివాసంలో ఆయనకు పుష్పగుచ్ఛం అంద జేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ నారా లోకేశ్ మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రా నిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రిగా నియమితులు కావడం శుభసూచిక మన్నారు. ఈ ఏడాది నుండి విద్యారంగంలో సమూల మార్పులు ఖాయ మన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా, ఐటీ పారిశ్రామిక రంగాన్ని ఆయన పరుగులు పెట్టిస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అన్నరంగాల్లో ప్రగతి సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రి మండలికి శుభాకాంక్షలు తెలిపారు.

# సిద్ధార్థ గౌడ్ ఆరోపణలలో వాస్తవాలు లేవు

## వైఎస్ఆర్సిపి మండల బీసీ నాయకులు పల్లపు రమేష్

రాయచోటి, మేజర్న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి రూరల్ మండలం బోయపల్లెకు చెందిన సిద్దార్థ్ గౌడ్ తమపై చేసిన ఆరోపణలలో వాస్తవాలు లేవని మండల వైఎస్ఆర్ సిపి బిసి నాయకుడు పల్లపు రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాయచోటి మండలం పెమ్మాడపల్లె – సర్వే నెంబర్ 374/4 లో 72 సెంట్ల భూమిని 2005 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం అసైన్ మెంట్ కమిటీ ఆమోదం ద్వారా పట్టా ఇచ్చారన్నారు. ఆ భూమిని అప్పటి నుంచి తాము అనుభవించుకుంటు న్నామన్నారు. ఆ సమయంలో తమ కుటుంబం ప్రత్యక్ష రాజకీయాలలో లేమన్నారు. ఆ సమయంలో ఎంతో మందికి ఆ ప్రాంతంలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. ఆ భూమిని సంబంధించి మాకు ప్రభుత్వం ఆన్లైన్ చేసిందన్నారు. అదే విధంగా మాన్యువల్ పాసు పుస్తకాలు, అనంతరం ఇ పాసు పుస్తకాలు కూడా ప్రభుత్వం మం జూరు చేసిందన్నారు. అయితే సిద్దార్థ గౌడ్ అనే వ్యక్తి అటు ప్రజల్లోనూ, ఇటు నాయకుల మధ్య చిచ్చు పెట్టేందుకు సదరు భూమిని తాము కాజేసామని ఆరోపిం చారన్నారు. వారి ఆరోపణలలో నిజం లేదన్నారు. మరొక విషయం ఏమిటంటే 20 సంవత్సరాల కిందట రాయచోటిలో మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి లేరని, ఇక ఏ విధంగా ఆ భూమిని మాకు శ్రీకాంత్ రెడ్డి ఇప్పించగలుగుతారో ఆరోపణలు చేస్తున్నవారు ఆలోచించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డిలపైన సిద్దార్థ్ గౌడ్ అను



చిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. బిసి వర్గంలోని వడ్డెర కులానికి చెందిన తాము బిసి ల సంక్షేమం కోసం అనునిత్యం పాటు పడుచున్నామన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని ఆయన హితువు పలికారు.

# విప్లవ చైతన్య జ్వాల చేగు వేరా

## విద్యార్థి యువజన సమైక్య నేతలు



కడప ఎడ్యుకేషన్, మేజర్న్యూస్: సామ్రాజ్యవాద, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా స్వేచ్ఛాయుత ప్రపంచం కోసం పోరాడి ప్రజా సమస్యలే పరిష్కారంగా ప్రజా పోరాటాల శ్వాసగా జీవించిన క్యూబా విప్లవ వీరుడు చేగువేరా అని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ కొనియాడారు స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 96 వ జయంతి సందర్భంగా చే గువేరా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గ్రేటర్ రాయ లసీమ విద్యార్థి యువజన సమైక్య నేతలు ఈ సందర్భంగా గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ చేగువేరా అర్జెంటీనా లోని రోసారియా అనే పట్టణం లో1928 జూన్ 14న ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడని తెలిపారు.వైద్య విద్యలో పట్టా పొందాడని ,విద్యార్థి దశలో కార్ల్ మార్క్స్ రచించిన "దాస్ క్యాపిటల్" గ్రంధాన్ని క్షుణ్ణంగా చదివి , మార్క్సిజం సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యాడని తెలిపా రు.వైద్య విద్య అనంతరం మోటార్ సైకిల్ పై సుదీర్ఘ ప్రయాణం చేసి దక్షిణ అమెరికా ఖండమంతటా పర్యటిస్తున్న సమయంలో అక్కడి ప్రజల జీవన స్థితిగతులను గురించి తెలుసుకున్నాడని, హింసాత్మక విప్లవమొక్కటే సామాజిక అసమా నతలను తొలగించగలదని భావించాడన్నారు. క్యూబాలో ఫిడెల్ క్యాస్ట్రో నాయకత్వంలో జరుగుతున్న విప్లవంలో చేగువేరా విప్లవకారులతో చేతులు కలిపి ముఖ్యపాత్ర పోషించాడని చెప్పారు. క్యూబా విప్లవంలో చేగువేరా వైద్యుడిగా విప్లవానికి దళ కమాండర్గా సేవలు అందించాడని కొనియాడారు. అనంతరం క్యూబాలో పరిశ్రమల శాఖమంత్రిగా కొనసాగాడని పేర్కొన్నారు. అనంతరం ప్రపంచంలోని అనేక దేశాలలో జరిగిన విప్లవాలకు నాయకత్వం వహించాడని, అమెరికా సామ్రాజ్య వాదనికి,పెట్టుబడిదారుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ప్రపంచ విప్లవకారుడు గా పేరు తెచ్చుకున్నాడని అన్నారు.నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిఆర్ యస్ వై ఫ్ జిల్లా అధ్యక్షులు పప్పుశెట్టి రెడ్డి సాయి, నాయకులు యస్.శ్రీకాంత్, నాగ మునెయ్య, నవీన్, తేజ, వీరభద్రాచారి, అభిలాష్, బాలాజీ, కిరణ్ తదితరులు పాల్గొ న్నారు

# అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవ సందర్భంగా మెగా రక్తదాన శిభిరం



సుండుపల్లి,మేజర్న్యూస్ : సుండుపల్లి మండల కేంద్రం పవర్ జిమ్ నందు మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. 40మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేశారని నిర్వాహకుడు డా.సయ్యద్ అహ్మద్ తెలియజేశారు. ఈ సంధర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వచ్చిన మండల సబ్ ఇన్స్పెక్టర్ ఎస్కేయం హుస్సేన్ మాట్లాడుతూ రక్తదానం చేయడం చాలా గొప్ప కార్యక్రమమని, యువకులు ఈ విధంగా ఉత్సాహంగా రక్తదానం చేయడం అభినందనీయమని, రక్తదాతలందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మరియు ఆరోగ్యం గా ఉన్న ప్రతి ఒక్కరూ 3నెలలకొకసారి నిర్భయంగా వచ్చి రక్తదాన చెయ్యవచ్చు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రెడ్డి రాణి, ఓబులేసు, రమేష్ కత్తి, బీజేపీ నాయకులు జగదీష్,ఎస్ టి సంఘ నాయకులు నాగేంద్ర నాయక్, సమాజ సేవకులు భూపతి యాదవ్, అరుణ్,శేఖర్, షారుక్, సల్మాన్, మంజుల, అర్షద్, వేణు కత్తి, ఉమర్, దొరవెల్, రిజ్వాన్, నేతాజీ, షోయబ్, జిలాన్, బుజ్జి, భాస్కర్, విజయ్, జుబేర్, బిద్దు, పవన్, శ్రీకాంత్, ముహమ్మద్, దీప బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సులోచన, నరేష్, చంద్రహాస్ లు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్న్యూస్ : 2024 సార్వత్రిక ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాల్సిన బాధ్యత టిడిపి కూటమి ప్రభుత్వంపై ఉందని వైయస్సార్ సిపి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వానికి కొంత సమయం ఇస్తామని, హామీలు అమలు చేయలేక పోతే ప్రజల పక్షాన నిలదీస్తామని చెప్పారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీలతో వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమావేశమైన అనంతరం డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ మండలిలో ప్రజల పక్షాన వైఎస్ జగన్ సైనికుల్లా పోరాటం చేస్తామన్నారు. ఎన్నికల ఫలితం విషయంలో ఎక్కడ పొరపాట్లు జరిగాయో సమీక్షిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండటం తమకు కొత్తేమీ కాదన్నారు. గతంలో ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదుర్కొన్నామని, అలాగే ఆ తరహాలోనే ప్రస్తుతం పైకి లేస్తామన్నారు. కేంద్రంలో ఎన్ డి ఎ ప్రభుత్వం టిడిపి సభ్యుల మద్దతుపై ఆధారపడిన నేపథ్యంలో ఈ అవకాశాన్ని సీఎం చంద్రబాబు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావాలని ఆయన కోరారు.

# మెగా డీఎస్సీపై తొలి సంతకం నిరుద్యోగులకు ఓ వరం

## తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ



మదనపల్లె, మేజర్న్యూస్ : అతలాకుతలమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి పొలిటికల్ లెజెండ్ నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి ముఖ్య మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి డీఎస్సీపైన తొలి సంతకం చేశారని మదనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ పేర్కొన్నారు.శుక్రవారం బాకావాని తోపులో గల దోభీఘాట్ నందు అమ్మవారి దేవాలయం నందు 501 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయడుకి శ్రీవారి సంపూర్ణ ఆశీస్సులు ఉండాలని, రాష్ట్రానికి పూర్వవైభవం రావాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అసెంబ్లీ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ, ప్రణయ్ రాయల్, జశ్వంత్, కరుణాకర్, విగ్నేష్, నిఖిల్, సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉర్దూ స్కూళ్ళలో అడ్మిషన్ల కొరకు స్పెషల్ డ్రైవ్



సుండుపల్లి, మేజర్న్యూస్ : రాష్ట్రంలో ఉర్దూ స్కూల్లో పిల్లల ఎన్రోల్మెంట్ కొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించుచున్నది. ఇందులో భాగంగా సమగ్ర శిక్ష అభియాన్ ఎ.ఎ.యం. వో (ఉర్దూ) సమీముల్లా ఖాన్ మరియు షేక్ మొహమ్మద్ హాషిం ప్రత్యేకంగా సుండుపల్లె మండలంలో పలు ఉన్నత పాఠశాలలు సందర్శించడం జరిగినది. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మరియు ప్రధాన ఉపాధ్యాయులకు ఉర్దూ స్కూల్లో ఉర్దూ విద్యార్థిని విద్యార్థుల యొక్క ఎన్రోల్మెంట్ పెరగాలని సూచించారు అలాగే సుండుపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ ఉర్దూ తిమ్మసముద్రం, మరియు జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మడితాడు ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ హెచ్ ఎస్ ఉర్దూ తిమ్మసముద్రం, మదితాడు ప్రధానోపాధ్యయులు ఆరిఫుల్లా, ఆబిదుల్లా ఉపాధ్యయులు తదితరులు పాల్కొన్నారు


## NAME CHANGE

AVVARU SOUMYA W/o. A. SURENDRA D.No. 404, Sai Bhaskar Nest, Lake View Colony Road, Nijampet, Telangana State, and her name has been changed to AVVARU SOWMYA (New Name) Previously called as GANJI SOWMYA (old name)

## ఘనంగా కడబూర ప్రార్థనా మందిరం ప్రారంభం

### సజీవ దేవుని సరాగాలు పుస్తకావిష్కరణ



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: నగర పరిధిలోని ఫకీరు పల్లెలో శుక్రవారం కడబూర ప్రార్థనా మందిరం ఘనం గా ప్రారంభమైంది ఇందులో పాస్టర్ డా ప్రసన్న కుమార్ గోర్ల రచించిన "సజీవ దేవుని సరాగాలు" అనే స్తుతి గీతాల పుస్తకాన్ని పాస్టర్ డా పాల్ మోహన్ ఆవిష్కరిం చారు అనంతరం పుస్తక రచయిత ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇందులోని ప్రతి పాట దేవుని చేత ప్రేరేపించ బడిందన్నారు ఆ పాటల వెనుక తన సతీమణి కృషి ఎంతో ఉందని చెప్పారు ప్రస్తుతం ఆమె లేక పోవడం ఎంతో బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు అనంతరం ప్రసన్న కుమార్ కుమారుడు, కడబూర పరిచర్యల వ్యవస్థా పకులు పాస్టర్ యం శరత్ కుమార్ ముఖ్య ప్రసంగం చేశారు బైబిలు లోని రోమన్ సామ్రా జ్యం,బబు లోను దేశపు రాజులు, చరిత్రను తెలిపారు ప్రతి క్రైస్తవుడు ఇతరు లకు ఆదర్శంగా, ఆద్యాత్మి కంగా ఉండాలని హితవు పలికారు ముందుగా గాయకుడు పాల్ రత్నం తన పాటలతో అందరినీ అలరింప జేశారు ఇందులో పలువురు పాస్టర్ల ను సన్మానించారు ఈ కార్యక్రమం లో పాస్టర్ పాల్మో హన్ ,పాస్టర్ కే రాజన్న,హరి డేవిడ్ లాయర్ యం వరప్రసాద రావు, పాస్టర్ స్వర్జన్ రత్న కుమార్ సంఘస్తులు విశ్వాసులు పాల్గన్నారు

### సూర్య వార్తకు స్పందన

## నీరు నిల్వకుండా తగు చర్యలు చేపడతాం



కమాలాపురం, మేజర్‌న్యూస్: కమాపురం నగర పంచాయతీ పరిధిలో రోడ్డా కాల్వ అనే శీర్షకకు కమీషనర్ స్పందించారు రోడ్డుపై ఉన్న నీరు ఉండ డంతో దీనిని సూర్య దినపత్రికలో ప్రచురించడంతో మున్సిపల్ కమీషనర్ స్పందించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లకు డ్రైనేజి కాల్వ లేకపోవడంతో నీరు నిలుస్తుం దన్నారు. త్వరలో కాల్వ నిర్మించి సమస్య పరిష్కరిస్తామని కమీషనర్ పేర్కొన్నారు.

## కువైట్ మృతులకు అర్సీపి సంతాపం



కడప సిటి మేజర్‌న్యూస్: కుటుంబ పోషణ కోసం సొంత ఊరిని, అయిన వారిని వదులుకొని కువైట్ దేశానికి వలస కార్మికులుగా వెళ్లి బ్రతు కుతున్న వారు అగ్ని ప్రమాదా నికి గురి కావడం బాధాకర మని, అందులోని భారతీయ మృతుల కుటుంబాలను ప్రభు త్వం ఆదుకోవాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ కోరారు గురువారం ఆర్సీపి కార్యాలయం లో నగర కమిటీ సభ్యులు రవితో కలిసి ఆయన మాట్లాడారు కోటి ఆశలతో,పొట్ట చేత పట్టుకుని పని కోసం కువైట్ కి వెళుతున్నారని వారు తిరిగిరాని లోకాలకు వెళితే కుటుంబ సభ్యులకు దిక్కెవరని ఆవేదన వ్యక్తంచేశారు ప్రమా దంలో మృతి చెందిన వారికి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ (ఆర్ సి పి) ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తుందని, వారి కుటుంబా లకు భారత ప్రభు త్వం పెద్ద మొత్తంలో నష్టపరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు

# సూర్య కథనానికి స్పందన

కడప సిటి మేజర్ న్యూస్: గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ మెయిన్ గేటు వద్ద వర్షపు నీరు, డ్రైనేజీ నీరు కలిసి రోడ్డు పైకి వచ్చి నిల్వ ఉండడంతో వాహన దారులు, పాదాచారులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో "నేటి దిన పత్రిక సూర్య" చినుకు పడితే మునకే, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అంతే" అన్న కథనాన్ని ప్రచు రించింది దీంతో స్పందించిన సంబంధిత అధికారులు నీటిని తొలగించి ప్రజ లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చేయడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవు తోంది అంతే కాకుండా స్థానిక వ్యాపారస్తులు కూడా అధికారులకు అభినం దనలు తెలియజేశారు.

## 29 నుండి ఆగస్టు 3 వ వరకు సుప్రీంకోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్

కడప లీగల్, మేజర్‌న్యూస్: సుప్రీంకోర్టులో పెండింగ్ ఉన్న కేసుల పరి ష్కారం కోసం జూలై 29 నుంచి ఆగస్టు మూడో తేదీ వరకు సుప్రీంకోర్టు ఆధ్వ ర్యంలో ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించ నున్నట్లు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్ బాబా ఫకృద్దీన్ లు తెలి పారు. కేసులు రాజీ చేసుకునేందుకు కక్షిదారులకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జూన్ 25వ తేదీ శనివారం ఉదయం 10:30 కు నోటీసులు అందుకున్న కక్షి దారులు న్యాయ సేవా సదన్ కడప నందు జరుగు ముందస్తు లోక్ అదాలత్ కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు.

## ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా!

### పుట్టా సుధాకర్ యాదవ్




మైదుకూరు, మేజర్‌న్యూస్ : ఇంతవరకూ ఎవరు చేయని రీతిలో అభివృద్ధి చేసి ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకుంటానని మైదుకూరు ఎమ్మె ల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఆయన మైదుకూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవినీతి ఎవరు చేసినా సరే! వదిలే ప్రసక్తే లేదన్నారు. కమీషన్ల యవ్వారం నా దగ్గర చెల్లదన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడే అవినీతిపై పోరాటం చేశానన్నారు. నేడు ఎమ్మెల్యే గా గెలిచాక ఎలా వదిలేస్తానని అవినీతి నాయకుల భరతం పడతానన్నారు. కూటమి ధర్మం పాటిస్తానన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన డియల్ రవీంద్రారెడ్డి సూచన లను పరిగణలోకి తీసుకుంటానన్నారు. ఈ సమావేశంలో మైదుకూరు టిడిపి అధ్యక్షుడు దాసరి బాబు, ధనపాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో నేడు పోలేరమ్మ జాతర ప్రారంభం

అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం లోని రెడ్డిపల్లి గ్రామం వద్ద బద్వేల్ కడప ప్రధాన రహదారి ప్రక్కన వెలసిన పోలేరమ్మ తల్లి మూడవ వార్షికోత్సవ తిరుణాల మహోత్సవం నేడు శనివారం నుండి ప్రారంభమ య్యాయి. తిరుణాల మహోత్సవాన్ని ఆలయ ధర్మకర్త డబ్బుగోడ్ల వెంకటేష్ యాదవ్, సర్పంచ్ నాగంనర్సారెడ్డి, మాజీ సర్పంచ్ నాగం లక్ష్మీనరసింహారెడ్డి, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ డబ్బుగొడ్ల ఐతయ్యయాదవ్, కొండ్రెడ్డి. పెంచల్ రెడ్డి, సంద్ర.శ్రీనివాస్ యాదవ్, డబ్బు గుడ్ల.రమణయ్య యాదవ్ ,పైడి పెద్ద ఎల్లయ్య, జంగిటి ఎద్దులయ్య , బుర్రి కృష్ణ యాదవ్ తదితర ఆలయ కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లు చేశారు. నేడు శనివారం మధ్యాహ్నం, రాత్రికి అన్న దాన వితరణ దాత కొండ్రెడ్డి పెంచల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, రాత్రికి చెక్కభజన, ఆదివారం స్వామివారికి పూజా కార్యక్రమం మధ్యాహ్నం పోలేరమ్మ పోతురాజు స్వామి దగ్గర పొంగళ్ళు, మరియు స్వామివారికి పొట్టేలు కోడి పుంజులు గ్రామ దేవతకు బలి ఇవ్వనున్నారని, అలాగే రాత్రికి పాట కచేరి, సోమవారం రోజు మధ్యాహ్నం బండలాగుడు పోటీలు కలవని సోమవారం వరకు ఈ తిరుణాల జరుగుతుందని రెడ్డిపల్లి గ్రామ ప్రజలు మరియు మండలంలోని ప్రజలు, భక్తులందరూ వచ్చి జాతరలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ, సభ్యులు కోరారు

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన సిపిఐ




బద్వేలు, మేజర్‌న్యూస్: నూతనంగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం పట్ల సిపిఐ హర్షం రాష్ట్రంలో ఇటీవల ఏర్ప డిన నూతన ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువకులకు ఉద్యోగా లు కల్పించడం,వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు పెంపుదల చేయడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర హర్షం వ్యక్తం చేశారు బద్వేలు పట్టణంలో సిపిఐ ఏరియా సమితి ఆధ్వర్యంలో జరిగిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రోజే ఐదు ముఖ్యమైన అంశాల పైన సంతకాలు చేయడం శుభ పరిణామం అని రాబోవు రోజులలో కూడా ఇచ్చిన వాగ్దానాలను ప్రతి ఒక్కటి అమలు చేయాలని అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలను ల్యాండ్ సాండ్ మైనింగ్ అక్రమార్కు లపై కేసులు నమోదు చేయించాలని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని ఆయ న విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పట్టణ కార్యదర్శి బాలు జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ,ఏరియా కార్యవర్గ సభ్యులు పి.వి. రమణ ఇమ్మానియేల్ విజయమ్మ పెంచలయ్య గోప వరం మండల నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గంలో తీరని అన్యాయం

### ధ్వజమెత్తిన కాంగ్రెస్ నేత నర్రెడ్డి తులసి రెడ్డి



కడప అర్బన్ మేజర్‌న్యూస్: రాష్ట్రానికి కొత్త గా ఎన్నికైన ముఖ్య మంత్రికి, మంత్రులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రెడ్డి తులసి రెడ్డి అభినందనలు, శు భాకాంక్షలు తెలియజేశారు శుక్రవారం ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరిం చుకుని నగరంలోని ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మక రాజకీయ పార్టీగా బాధ్యతాయు తంగా తన పాత్రను పోషిస్తుందని మంచి జరిగితే అభినందిస్తుందని అన్యా యం చేస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు ఏపి సిఎం చంద్రబాబు గత గురువారం చేసిన ఐదు(5) సంతకాలను కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని సంతకాలతోనే సరిపెట్టకుండా వాటిని కచ్చితంగా అమలు చేసి తన నిజాయితీ ని నిలబెట్టు కోవాలని చెప్పారు రాష్ట్రంలో 2,50,000 ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. అందులో మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసేటందుకు మెగా డీఎస్సీ ఫైల్ పై తొలి సంతకం చేయడం సంతోష మని అయితే ఇంకా 2,14,000 రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని కూడా త్వరలో భర్తీ చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మంత్రి అయిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు ఈ సమావేశంలో అబ్దుల్ సత్తార్ అబ్దుల్ ఖాన్ , సయ్యద్ సలావుద్దీన్ సలావుద్దీన్ , షేక్ సుల్తాన్, వెంకటరమణారెడ్డి డాక్టర్ శ్రీనివాసరావు ఖాదిర్, కదిరి ప్రసాద్ గౌడ్ శ్యామలమ్మ నాగరత్న గౌడ్ రాజా చిన్న కుల్లయప్ప రమాదేవి మల్లికా బేగం వెంకటరమణ సురేష్ ఉత్తన్న అమర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

## మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కలిసిన జనసేన నాయకులు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌ను హైదరాబాద్‌లో జనసేన నాయకులు కలసి ఇకపై పరిపాలనలో సుధాకర్ యాదవ్ మార్క్ ఉండేలా సకల జనులకు ఆమోదయోగ్యమైన పరిపాలన ఉండేలా ఆయనకు శక్తిని ఆశీస్సులను అందివ్వాలని శక్తి పీఠం జోగులాంబ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేపించి ఫల ప్రసాదం అందజేయడం జరిగింది. రాబోవు రోజుల్లో జనసేన నాయకులకు, కార్యకర్తలకు అన్ని రకాల అండ దండలు వుంటాయని భరోసా నిస్తూ ఇష్టాగోష్టిగా మాట్లాడడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గం సీనియర్ నాయకుడు కృష్ణమూర్తితో పాటు రామ గోవిందు, కర్రే పుల్లయ్య, విశ్వేశ్వరయ్య, జనసేన కౌన్సిలర్ వాదనపల్లి బాబులు వున్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించండి



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలోని కదిరి రోడ్డులో గత ఆరు నెలలుగా తాగునీటి సరఫరా సక్రమంగా లేదని, నీటిని సరఫరా చేసి తాగునీటి సమస్య పరిష్కరించాలని శుక్రవారం ఆ ప్రాంత వాసులు ఎంపీడీవో పోలప్పకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు కళావతి, ఆదినారాయణమ్మ, రంగమ్మ, మంగమ్మ, సుజాత, రత్నమ్మలు మాట్లాడుతూ తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని పరిష్కరించాలని అనేకసార్లు పంచాయతీ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఆ ప్రాంతాన్ని సందర్శించి తాగునీటి సమస్యకు పరిష్కారం చూస్తానని మహిళలకు హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు పుస్తకాలు, కిట్లు పంపిణీ



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు శుక్రవారం పాఠ్యపుస్తకాలు, కిట్లు పంపిణీ చేశారు. ఎంఈవో 2 రామానాయుడు, హెచ్‌ఎం లు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బెల్టులతో కూడిన కిట్లను పులివెందుల మండలంలోని 15 పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. విద్యా కోసం ఎంత ఖర్చు అయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు, సిఆర్.ఎమ్.టి లు, ఉపాధ్యాయులు, పీఈటీ లు పాల్గొన్నారు.

## స్టాటరు,కేబుల్ వైరు చోరీ

పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : పెద్దమండ్యం మండలంలోని పాపేపల్లి పంచాయతీ లో వ్యవసాయం బోర్లు,పంచాయతీ తాగునిటీ బోర్లకు అమర్చిన కేబుల్ వైరు,బోరు స్టాటారును గుర్తు తెలియని దుండగులు చోరీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి, జనార్ధన్, సర్పంచ్ పిరంబీ, రైతులు,టి చంద్రపాల్ రెడ్డి, జి నరేంద్ర రెడ్డి,పి తురకపల్లి తాగునీటీ బోరు కేబుల్ వైరు 75 మీటర్లు, మాలపల్లి తాగునిటీ బోరు వైరు 20 మీటర్లు, 20 అడుగుల ఇనుప పైపు, రైతులకు సంబదించ కేబుల్ వైరు 60మీటర్లు చోరీ అయినట్లు విలేకర్లు సమావేశం తెలిపారు.

## విద్యుత్ అధికారులు ఓసారి ఇలా చూడరు



చిట్వేలి మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాపూర్ రోడ్డులో అంబేద్కర్ సర్కిల్ మొదలుకొని రాజుగుంట క్రాస్ రోడ్డు వరకు అనేక ప్రదేశాలలో విద్యుత్ స్తంభాలకు తీగలు పూర్తిగా అల్లుకుపోతున్నప్పటికీ కూడా తమకు ఎందుకులే తొలగించడం అన్న చందాగా అక్కడ పనిచేసే లైన్మెన్ లో పని తీరు ఉంది అలాగే పోలోపల్లి రహదారిలో కూడా అనేక ప్రదేశాలలో విద్యుత్ వైర్లు చెట్ల మధ్యలో వెళుతున్నప్పటికీ వాటిని తొలగించకపోవడంతో ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు ప్రతి నెల రెండవ శనివారం ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలి ఎక్కడైనా విద్యుత్ వైర్ల మధ్యలో చెట్లు కొమ్మలు ఉన్న తొలగించాలి అన్న విషయము తెలియకపోవడం బాధాకరము మండల స్థాయి అధికారులు తక్షణమే సమస్యపై స్పందిస్తూ ఉన్నప్పటికీ కూడా గ్రామస్థాయి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనబడుతుంది విద్యుత్ అధికార నిర్లక్ష్యం ఏమో తెలియదు కానీ కొద్దిపాటి వర్షం పడిన గాలులు వీచిన రాజుగుంట పంచాయతీలోని చెర్లోపల్లి పంచాయతీలోని గ్రామాలలో ప్రజలు చీకట్లో ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది కాబట్టి మండల స్థాయి జిల్లా స్థాయి ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ స్తంభాలకు అల్లుకుపోతున్న తీగలను తొలగించి అలాగే చెట్ల కొమ్మలను కూడా తొలగించి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఇటీవల చిట్వేల్ లైన్మెన్ అత్యంత చొరవతో ఎక్కడైతే చెట్ల కొమ్మల మధ్య విద్యుత్ తీగల వెలుతున్నాయో ఆ ప్రదేశాన్ని తొలగించి ఆయన పనిలో ఉన్న నిజాయితీని నిక్కచ్చిగా చేయడం వల్ల అతనిపైన ప్రశంసల వర్షం కురుస్తుంది మిగతా వారు కూడా ఆయన లాగానే తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## ప్రాణ త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

పీలేరు మేజర్‌న్యూస్ : ప్రపంచ దేశాలలోని ముస్లింలు జరుపుకునే పండుగలలో బక్రీద్ పండుగ రెండవది. బకరాంఈద్ బక్రీద్ బకరా అంటే పొట్టేలు లేక మేకపోతు వీటిని కోసి కునే పండుగను బక్రీద్ పండుగ అంటా రు. సుమారు 4000 సంవత్సరాల మునుపు సౌదీ అరేబియాలోని మక్కాలో జరిగిన యదార్ధ గాథ ఇబ్రహీం, జహీరా భార్య భర్తలు ఇస్మాయిల్ అనే ముద్దుల కుమారుడు ఉన్నాడు. ముగ్గురు దైవభక్తి పారాయణులు ప్రతి దినం అయిదు సార్లు నమాజ్ చేసేవారు. అల్లా వీరి దైవభక్తిని పరీక్షించుటకు ఒక దినం ఇబ్రహీం ముందర ప్రత్యక్షమై భక్త ముగ్గురి నమాజ్ నాకు నచ్చినది నీవు నాకు ఒక సహాయం చేయాలని కోరారు అల్లా. అందుకు నేను సిద్ధమని మీకు ఏ సహాయం కావాలో అడగండి చెప్పారు ఇబ్రహీం నీ ముద్దుల కుమారుడైన ఇస్మాయిల్ ను మక్కాకు తీసుకో నివచ్చి నా పేరుతో బలి ఇవ్వమని కోరారు అందుకు ఆయన సంతోషంగా తన కుమారుని బలి ఇస్తానని చెప్పటంతో అల్లా అదృశ్యమైపోతారు. ఇంటికి వెళ్లి ఈ విషయాన్ని భార్య బిడ్డకు చెప్పారు అందుకు వారు ఇద్దరు సంతోషంగా సరే అన్నారు వీరిద్దరిని తానున్న గ్రామం నుండి మక్కాకు బయలుదేరారు. మండుటెండ చుక్క నీరు దొరకని ప్రాంతం అది ఇస్మాయిల్ దాహం దాహం అని అరుస్తున్నాడు. ఇస్మాయిల్ బలిదానం కాకూడదని షేతాన్ అడ్డుపడుతాడు. నిజమైన నేను నిజమైన అల్లా భక్తుడు అయితే ఈ షైతాన్ రాయిగా మారిపోవాలని కింద ఉన్న రాళ్లను తీసుకొని సైతాన్ పై విసిరి కొడతాడు. రాయి తగిలిన వెంటనే షైతాన్ పెద్ద రాయిగా మారిపోతాడు ముగ్గురు ఎడారిలో నడుస్తూ దాహం దాహం అని అంటుంటారు. మళ్లీ ఇబ్రహీం అల్లాను స్మరిస్తూ మా నీటి దాహార్తిని తీర్చేమని అల్లాను కోరుతాడు. వెంటనే వారి ముందర నీటి బుగ్గ ఏర్పడుతుంది. ముగ్గురు దాహార్తిని తీర్చుకున్న తర్వాత ఇస్మాయిల్ ను కొంత దూరం తీసుకెళ్లి వెళ్లి కల పనుకోబెట్టి కూడా తెచ్చుకున్న కత్తిని అల్లా పేరుతో స్తోత్రం చదివి పక్కనే ఉన్న పక్కనే ఉన్న నీటితో గొంతులు తడిపి మెడపై కత్తి పెట్టి కోస్తాడు. కానీ తన కుమారుడు ఇస్మాయిల్ గొంతు తెగలేదు వెంటనే అల్లా ప్రత్యక్షమై భక్తులారా మీ భక్తికి మెచ్చినాను అని చెప్పి మీ కుమారునికి బదులు జంతువును బలిఇవ్వమని చెప్పి అదృశ్యం అవుతారు. ఈ జంతువు నాకు చాలదు మరో జంతువు కూడా కావాలి అని కత్తి చెబుతుంది వెంటనే ఇబ్రహీం సమీపంలో ఉన్న సముద్రంలో కత్తిని విసిరి వేశాడు. అక్కడ పెద్ద చేప గొంతు ను ఆ కత్తి కోస్తుంది అందుకే చేపలను కత్తితో కోయరు. హజ్ యాత్రకు వెళ్లిన భక్తులు మక్కా మసీదుకు ప్రార్ధనకు వెళ్లే ప్రాంతంలో ప్రతి ఒక్కరూ రాళ్లు తీసుకుని షైతాన్ పైకి విసిరి ఈనెల 17న ప్రపంచవ్యాప్తంగా బక్రీద్ పండుగ జరుపుతారు.

## మంత్రి పదవికి వై.సత్య కుమార్ యాదవ్ వన్నె తీసుకొస్తారు

**బీజేపి కిసాన్ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జ్ ఓసూరి కిరణ్ కితాబు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రాయలసీమ ముద్దుబిడ్డ సత్య కుమార్ యాదవ్ ను విజయవాడలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా గురువారం అయన మాట్లాడుతూ రాయలసీమ స్థితి గతులు తెలిసిన మరియు విద్యార్థి పరిషత్ నాయకుడిగా జీవితాన్ని ప్రారంభించి వెంకయ్య నాయుడు వ్యక్తిగత కార్యదర్శిగా ఉపరాష్ట్రపతికి ప్రత్యేక అధికారిగా సేవలందించడంతో పాటు పార్టీలో పార్టీ అధికార వ్యవస్థలో భాగస్వాములుగా సేవలందించారని గుర్తుచేశారు.సత్య కుమార్ రాయలసీమ ప్రాంతంలో ఉన్న కరువు గురించి,పరిశ్రమల స్థాపన గురించి పెండింగ్ లోవున్న సాగునీటి ప్రాజెక్టులు,యువత ఉపాధి కోసం స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి చొరవ తీసుకోవాలని,త్వరలోనే రాయలసీమ పర్యటన చేయాలని మంత్రిని కోరినట్లు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్ కోరడం జరిగింది.ఇప్పటీకే భాజపా జాతీయ కార్యదర్శి పదవిని నిర్వహించిన సత్య కుమార్ ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి పదవిని సమర్ధవంతంగా నిర్వహిస్తారని,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తారని ఆయన స్పష్టం చేశారు.

## రెవెన్యూ సమస్యలపై సకాలంలో స్పందించండి

**ఆర్డీఓ హరిప్రసాద్**



ములకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని రెవెన్యూ సమస్యలతో పాటు విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పలు రకాల సర్టిఫికెట్లు సకాలంలో పంపిణీ చేసి పరిష్కరించాలని మదనపల్లి ఆర్డీవో హరిప్రసాద్ తాసిల్దారు బ్రహ్మయ్యకు సూచించారు. శుక్రవారం ఆయన తాసిల్దార్ తో కలిసి తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలో పెద్దమండెం రహదారులు ఏర్పాటు చేస్తున్న టపాసుల దుకాణ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ ఈమధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రభుత్వ యంత్రాంగం సమిష్టి కృషితో నిర్వహించడం హర్షనీయమన్నారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం తో పాటు పోలీసు యంత్రాంగం సమిష్టి కృషి స్థానిక రాజకీయ పార్టీల నాయకులు సహకారం తో సజావుగా ఎన్నికలు జరిగినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మండలంలో కురిసిన వర్షపాతం తద్వారా ఏమైనా నష్టం జరిగిందా అని ఆరా తీశారు. నూతన ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు పై ప్రభుత్వ నిర్ణయం మేరకు భవిష్యత్తులో రెవెన్యూ శాఖ అధికారులు పని చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు సంబంధించిన పాస్ బుక్కుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కార్యాలయం చుట్టూ తిప్పుకోరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, వీఆర్వో లు రమణ, భద్ర, పూజారి వెంకటరమణ, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యపై ఎంపీడీవోతో చర్చించిన తెలుగుదేశం నాయకులు



వీరబల్లి మేజర్ న్యూస్ మండలంలో పలు గ్రామాల్లో నెలకొన్న మంచి నీటి సమస్యపై ఎంపీడీవో రామచంద్రారెడ్డి తో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బానుగోపాల్ రాజు సర్పంచ్ నాగా ర్జున చారి, సీనియర్ నాయకులు నాగభూషణం నాయుడు, రామ్మోహన్ రెడ్డి, యువ నాయకులు ధీరజ్ రెడ్డి కలిసి చర్చించడం జరిగింది. పలు గ్రామాలకు చెందిన తెలుగు దేశం నాయ కులు వారి వారి గ్రామాల్లోని పల్లెల్లో చెడిపోయిన బోర్లు వాటర్ స్కీముల గురించి ఎంపీడీవోకు వివరించడం జరిగింది. ఆయన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణయ్య పిలిపించి ఈ సమస్యలను తెలియజేసి వెంటనే పరిష్కరించాలని సూచించారు. కొన్నిచోట్ల ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి గడికోట బస్ స్టాప్ వద్దకు వచ్చే మార్గంలో రోడ్డుపై మడుగుల నిలిచి ఉన్న వర్షపు నీటిని తొలగించాలని కోరడం జరిగింది .వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. అక్కడక్కడ నెలకొన్న డ్రైనేజీ సమస్య కూడా ఆయనతో చర్చించడం జరిగింది .ఈ కార్యక్రమం సర్పంచ్ నాగార్జున ఆచారి, సీనియర్ నాయకులు నాగభూష ణం నాయుడు, రామ్మోహన్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, యువ నాయకులు ధీరజ్ రెడ్డి, మైనార్టీ నాయకులు చాంద్ బాషా, సలీం, మహిళా అధ్యక్షురాలు నాగ సుబ్బమ్మ, విరామృత నాయుడు రాజారాజు, నాగప్ప నాయుడు, భాస్కర్ రాజు, ప్రసాద్ రాజు, ఆంజనేయులు, సిద్ధిరాజు, వెంకటరమణ, చలపతి, సీతా రామరాజు, బాలరాజు, పవన్‌కళ్యాణ్, మహేష్, వినయ్, సంజీవ, రామ్మోహన్, రమణ, అలీ బాబు, నాగమ్మ, గంగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల గోడౌన్ సమస్యకు పరిష్కారం



ములకలచెరువు, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మండల కేంద్రంలో దశాబ్దా లుగా పౌరసరఫరాల గోడౌన్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తొలుత తాసిల్దార్ కార్యాలయంలో గోడౌన్ నిర్వహించినా వర్షానికి తడిసి పోయేవి అనంతరం మండల కేంద్రంలో పలుచోట్ల ప్రైవేటు గోడౌన్లలో పౌరసరఫరాల నిల్వ తో పాటు సరఫరాకు తీవ్ర అసౌకర్యంగా ఏర్పడేది. ఈ సమస్య పరిష్కారానికి తంబళ్లపల్లె ఐటిఐ గ్రౌండ్ పక్కనే గల ప్రభుత్వ భూమిలో గత ఏడాది క్రితం పౌర సరఫరాల గోడౌన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వారం రోజులుగా గోడౌన్ పైకప్పు పనులకు భారీ క్రేన్ల సహకారంతో పూర్తి చేశారు. త్వరలో పౌరసర ఫరాల గోడౌన్ పూర్తయి వినియోగంలోకి వస్తే దశాబ్దాల నుండి రేషన్ డీలర్లు, సరుకు రవాణా వాహన దారులు సమస్యలు పరిష్కారమైనట్లేనని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## విధి నిర్వహణలో అంగన్వాడి ఆయా నిర్లక్ష్యం



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండలంలోని రావుల పల్లె పంచాయితీ పాటిమీదపల్లె గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ల లో పనిచేస్తున్న ఆయా జయలక్ష్మి విధుల నిర్వహణలో అంతులేని నిర్లక్ష్యం కనిపిస్తోంది. పాటిమీదపల్లె అంగన్వాడీ సెంటర్‌లో పనిచేసే ఆయా జయలక్ష్మి చెప్పా పెట్టకుండా బయటికి వెళ్లడంతో అంగన్వాడి కేంద్రంలోని పిల్లలు వీధుల్లో తిరుగుతూ కనిపించడంతో స్థానికులు, తల్లిదండ్రులు మండల కేంద్రంలోని విలేకరుల దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా విలేకరులు అంగన్వాడి కేంద్రం సందర్శించే సమయానికి ఆయా భర్త అంగన్వాడి కేంద్రం గోడపై ఆయా సెలవుపై వెళ్ళినట్లు చీటీ రాసి గోడకు అంటించాడు. అంగన్వాడి కేంద్రంలోని టీచర్ పద్మావతి అంగన్వాడీ సెంటరుకు సంబంధించి బాడుగ విషయమై మాట్లాడేందుకు మైదుకూరులోని ఐసీడీఎస్ కార్యాలయానికి వెళుతూ.. పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోమని జయలక్ష్మికి సూచించింది. టీచరు ఆదేశాల మేరకు ఉదయాన్నే పిల్లల్ని అంగన్వాడీ సెంటరుకు తీసుకొచ్చిన ఆయా, ఆ తర్వాత పిల్లల్ని ఒంటరిగా వదిలేసి వెళ్లింది. అంగ న్వాడీ సెంటర్‌లో పిల్లలు వీధుల్లో తిరగడాన్ని గమనించిన గ్రామస్థులు సెంటర్ కు వెళ్లి చూడగా.. అక్కడ ఆయా కనిపించలేదు. భయాందోళనకు గురైన స్థానికులు ఐసీడీఎస్ అధికారులకు కూడా ఫోన్ చేసి విషయం చేర వేశారు. దీంతో అధికారులు అంగన్వాడి సెంటర్‌ను సందర్శించి ఆరా తీశారు. పిల్లలు బాగోగులు చూడాల్సిన ఆయా అలా చెప్పాపెట్టకుండా వెళ్లడంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులు ఐసిడిఎస్ సూపర్వైజర్‌ను వివరణ కోరగా అంగన్వాడి ఆయా జయలక్ష్మికి మెమో ఇచ్చి మరొక సారి ఇలా జరిగితే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు తెలిపారు.

## జాతీయ కీటక జనిత వ్యాధులపై నియంత్రణ, అవగాహన



కలసపాడు మేజర్ న్యూస్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కలస పాడులో, ఎస్సీ , బాలికల వసతి గృహము, ఎస్సీ బాలుర వసతి గృహములో నివసించు పిల్లలకు కీటక జనిత వ్యాదులు రాకుండా, అనగా దోమల ద్వారా వచ్చు జ్వరాలు పిల్లలకు రాకుండా ముందు జాగ్రత్త చర్య గా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడువాపు జ్వరం రాకుండా మలాతిన్ మందును పిచికారీ చేయించడం జరిగింది, ఆశా డే సందర్భంగా సిబ్బంది అందరిచే మలేరియా మాసోత్సవాలు నిర్వహించడం జరిగినది, జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్త లకు, గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారిణి, పి.మనోరమ వైద్య సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ సాయితేజ, అరుణకుమారి, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## కాంటాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ కడపలోని యోగివేమన యూని వర్సిటీలోని వైస్ ఛాన్సాలర్ చింత సుధాకర్‌తో ప్రొద్దుటూరులోని యోగివేమన ఇంజనీరింగ్ కాలేజీ కాంటాక్ట్ అధ్యాపకుల వేతనాల, ఇతర సమస్యలపై శుక్రవారం జనసేన పార్టీ నాయకుడు మాదాసు మాట్లాడడం జరిగిందని తెలి పారు. గత రెండు సంవత్సరాలగా వైసిపీ పాలకుల చేతిలో ప్రొద్దుటూరు ప్రిన్సిపాల్, యూనివర్సిటీ రిజిస్టర్ వారి ఇష్టానుసరంగా ప్రవర్తించి జి ఓ నెంబర్ 110 అమలు చేయకుండా జీతాబత్యాలు చెలించలేదని, కొంతమంది అధ్యాపకులకు కేవలం రెండు సంవత్సరాలలోనే సాధ్యం కాని పిహెచ్‌డి పూర్తి చేసి సర్టిఫికెట్ అందించలేని యెడల ఉద్యోగం నుంచి తొలిగిస్తాం అని విచిత్ర దొరణి ప్రిన్సిపాల్, రిజిస్టర్ వ్యవహరిస్తున్నారని వీటి పై జోక్యం చేసుకొని ఉద్యోగులకు న్యాయం చేయాలని వైస్ ఛాన్సలర్‌తో వివరించినట్లు ఆయన తెలిపారు. విసిని కలిసిన వారిలో జనసేన పార్టీ సైనికులు రాజశేఖర్, రవి,వాసుదేవు, రాజు, తెలుగుదేశం నాయకులు కోదండరాం, కృష్ణ పాల్గొన్నారు

## ఘనంగా ఎన్డీఏ కూటమి సంబరాలు



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని బురకాయల కోటలో శుక్రవారం తంబళ్లపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పోతుల సాయినాథ్, బిజెపి నాయకులు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బురకాయలకోటలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, జేసీబీ శీనా, రెడ్డి సురేష్, సుదర్శన్, లక్ష్మణ్, బావాజీ, మహేష్, కామాక్షి అంజి, మూర్తి, మణి, టీడీపి నాయకులు, సుధాకర్, విజయ్ కుమార్, మౌలా, అనిల్, పీవీ రమణ,వీర మహిళలు జన సైనికులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలపై మొదటి క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం

### ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ సూపర్ సిక్స్ పథకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకుంటారని శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేఖరుల సమా వేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత మెజారిటీ టీడీపీ గెలుపొం దిందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టగానే మేనిఫెస్టోలో ఐదు అంశాలపై సంతకం చేశారని, సూపర్ సిక్స్ పథకాలపై మొదటి క్యాబినెట్ సమావేశం లో నిర్ణయం తీసుకుంటారని వివరించారు. 2029 కి వైసీపీ పార్టీ ఉండదని, ఇప్పటికే కాంగ్రెస్‌లో విలీనం చేయడానికి ప్రయ త్నాలు జరుగుతున్నాయని తెలిపారు. గత ముఖ్యమంత్రి కేవలం నవరాత్నాలు తప్పా మరే అభివృద్ధి చేయలేదన్నారు. గత ప్రభుత్వం కక్షపూరిత చర్యలు చేసిందని, తమ ప్రభుత్వం అలాంటి పనులు చేయదని స్పష్టం చేశారు. కూటమి కలయిక వలన రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించామని, రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో తీసుకు వెళ్లడమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. ప్రభుత్వ ఇళ్ల నిర్మాణంపై త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, పెండింగ్ బిల్లులపై అన్ని శాఖలతో సమన్వయం చేసి బిల్లుల విడుదలకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య, మాజీ మున్సి పల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు కామిశెట్టి బాబు చౌడం వెంకటకొండయ్య కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## మాటతప్పని మా అధినేత చంద్రబాబు

### దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మూడు రోడ్ల కూడలిలో శుక్రవారం తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు కార్యకర్తలు లబ్దిదారుల సమక్షంలో ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మెగా డీఎస్సీ (16,347 పోస్టల నియామకానికి) ఫైల్‌పై మొదటి సంతకం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండవ సంతకం, పెన్షన్ (4వేలు) పెంపుపై మూడవ సంతకం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై నాల్గవ సంతకం, స్కిల్ సెన్సెస్ (విద్యార్థుల నైపుణ్యం పెంపొందించే) దస్త్రం పై ఐదవ సంతకం చేసిన సందర్భంగా కూటమి నాయకులతో కలసి కేక్‌కట్ చేసి స్వీట్లు పండ్లు పంచిపెట్టారు. అనంతరం జయచంద్రారెడ్డి మాట్లాడుతూ మా అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆ రోజు ఇచ్చిన మాట ప్రకారం మొదటగా ఐదు హామిలు అమలు పరచారాని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ సహకారంతో తంబళపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలగిరి సిద్ద, బీసీ సెల్ చెన్న క్రిష్ణ, నాయకులు మంత్రి గిరిధర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, నరసింహారెడ్డి, గంగాదేవి, శ్రీనివాసులు, రామానుజులు, సురేష్, కేవి రమణ, కేశవలు, శంకర్ రెడ్డి, నాగేంద్ర, రవి, ప్రతాప్, ప్రతాప్, మల్లప్ప, మంజునాథ, వెంకటేష్, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సు,రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన

మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజల శ్రేయస్సు,ఏపీ అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగుతుందని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ .ఏకకాలంలో ఇన్ని సంక్షేమ పథకాల అమలు పైళ్లపై సంతకం పెట్టడం చరిత్రలో ఇదే తొలిసారి అని కొనియాడారు. కార్యక్రమంలో నాదెళ్ల శివన్న,నాగూర్ వలి,బొమ్మిశెట్టి పురుషోత్తం,గంగారపు రామ్మూర్తి నాయుడు,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,బాలమాలి శేఖర్,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),జివీ నాయుడు,కంచర్ల మల్లికార్జున నాయుడు పాల్గొన్నారు.